Regd No. హ. 3813

పెట్టిప్రతిక ౦-౧-౦

మార్గాంతరాలు
గో- లకరం
నిరా- పరిశీలనం
పుస్తకాలయిపోయినవి
లభ్యమైనవి కూడా గోల్కొండలో
దొరకును
గోల్కొండ పత్రికాలయం.

గోల్కొండపత్రిక

హిందువుల
పండుగలు
(ప్రకటిత పుస్తకం)
దొరకును.
ఇంకెక్కడా దొరకదు.
మరల అచ్చుకాదు.
గోల్కొండ పత్రికాలయం

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

1025-46

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౪ స్వభాను చైత్ర శు॥ ౪ (3-2-1943 ఫ) గురువారము ● సంచిక ౭౧

టూనిషియాలో జర్మనుల పరాజయ పరంపర

ఈ మార్చినెల 31వ తేదినుండి ఏప్రిలునెల 2వ తేదివరకు ప్రకటితములైన యుద్ధసమాచారముల సింహావలోకనము నిక్కడ చేసెదము.

టూనిషియా

ఈసారి యుద్ధసమాచారములలో టూనిషియా యందలి యుద్ధచర్యలు కొంత యెక్కువ ప్రాముఖ్యము వహించినవి. ఈ టూనిషియాలో ఈసారి బ్రిటిషువారి సేనలకు విజయములు లభించినవి. టూనిషియా దక్షిణభాగములో మారెతు శ్రేణియారంగమునుండి జర్మనులను టూనిషియా సముద్రతీర భాగమునవెంట తరుముకొనిపోవుచుండిన బ్రిటిషుసేనలు గేబ్సురేవుదాటి అక్కడికి 20 మైళ్ళ దూరములోనుండు స్ఫాక్సురేవు రోడ్డులవెంట యాత్రసాగించినవి.

గేబ్సునుండి లేచిపోయిన జర్మను సేనలు మధ్యటూనిషియాలోని జర్మను సేనలతో కలిసికొనినవి. గేబ్సుకు 35 మైళ్ళ ఉత్తరమున జర్మను సేనలిప్పుడు క్రొత్త దుర్గస్థానములను రచించుకొనియున్నవి, అవి అక్కడనుండి బ్రిటిషువారి సేనలను ప్రతిఘటించుచున్నవి. ఈ జర్మను సేనలతో పోరాడుటకై దక్షిణటూనిషియాలోని బ్రిటిషు సేనలు ఆయత్తములగుచున్నవి. ఈ బ్రిటిషు సేనలిప్పుడు జర్మను సేనల సమీపమునకు చేరియున్నవి. టూనిషియాయొక్క ఆగ్నేయభాగమున సముద్రతీర ప్రదేశమున గేబ్సుకు ఉత్తరమున 20 మైళ్ళ దూరములోనుండు స్ఫాక్సురేవు బ్రిటిషువారి నౌకాదళములు [illegible]. గేబ్సుకు ఉత్తరమున సముద్రమువెంట పారిపోవుచున్న జర్మను సేనలపై బ్రిటిషువారి యుద్ధనౌకలనుండి ఫిరంగుల దెబ్బలు వేయబడుటవల్ల జర్మనుసేనలకు చాల నష్టములు కలిగినవి.

దక్షిణటూనిషియాలో యుద్ధచర్యలను సాగించుచున్న బ్రిటిషుసేనయొక్క అగ్రభాగమునకు వాయవ్యదిశయందు 50 మైళ్ళ దూరములో అమెరికనుసేనలు ఏల్ గెట్టారునుండి ముందుకు సాగుచున్నవి. ఇవి దక్షిణటూనిషియాలోని బ్రిటిషు సేనలను ఎదుర్కొనుచున్న జర్మనుసేనలనడి ఏమాత్రమును లెక్కచేయుటకై యత్నించుచున్నవి. గేబ్సుకు వాయవ్యదిశలో 50 మైళ్ళ దూరమున మక్నాసి ప్రదేశములో ఇంకొక అమెరికను సేనాదళము తూర్పుముఖముగ జర్మనుసేనలు పారిపోకుండ జేయుటకు పోరాడుచున్నవి.

ఏల్ గెట్టారునుండి యాత్రసాగించిన అమెరికను సేనలు అక్కడనుండి, దక్షిణముగాపోవుబాట 'సాట్ జెరిక్ లేక్' అను సరస్సునుండి వచ్చుబాట కలియుస్థానమునకు ఇంకనుముందుకు సాగినవి. ఏల్ గెట్టారుకు 16 మైళ్ళ తూర్పున ఏప్రిలు 2వ తేది ఉదయమున జర్మనుసేనలు ఆ అమెరికనుసేనలపై యెదురు దాడులనుచేసెను గాని, అమెరికనుసేనల దెబ్బలచే చాల నష్టపడి వెనుకకుపోయెను. ఈ ఏల్ గెట్టారునుండి పోవుచున్న అమెరికను సేన గాఫ్సానుండి ఆగ్నేయముగసాగి దక్షిణటూనిషియానుండి వచ్చుచున్న బ్రిటిషుసేనతో కలిసికొనినది, మక్నాసి ప్రదేశములో తూర్పువైపుగా ఇంకొక అమెరికను సేనాదళము సాగుచున్నది [illegible]. ఈ సేనాదళము సముద్రతీరము చేరుటకు ప్రయత్నించుచున్నది. [illegible] ముందుకు సాగుచుండేయుండుటకై యత్నించుచున్నవి. ఆ జర్మనుసేనలతో అమెరికనుసేన ఘోరమైన యుద్ధము జరుగుచున్నది.

[illegible] అమెరికను సేనల ఉత్తరమున [illegible] బ్రిటిషు [illegible] స్థానమును ఆక్రమించినవి. [illegible] ఉత్తరమున బ్రిటిషుసేనలు [illegible] ఆగ్నేయమున 16 మైళ్ళ దూరము [illegible]. మధ్యటూనిషియాలో బ్రిటిషు సేనలు [illegible] జర్మనుసేనలను [illegible] పట్టుకొనుచున్నవి. [illegible] లో బౌసెల్లిలో [illegible] బ్రిటిషుసేనలు ముందుకుసాగిపోయి కొంతప్రదేశము నాక్రమించినవి.

ఇక ఉత్తర టూనిషియాలో చూచినచో బ్రిటిషుసేనయొక్క ప్రయోగమునకు విజయవంతము గా సాగుచున్నట్లు కనిపించును. ఈ రంగములో బ్రిటిషుసేనలు సెజ్నానే అను స్థానమును పట్టుకొని అక్కడినుండి ఓజ్యాత్తాపు కొన్ని మైళ్లు ముందుకు సాగిపోయినవి. అక్కడినుండి తూర్పుగా మాచూర్ అనుకోటకి పోవుసెద్దబాటవెంట యాత్రసాగించుచు ఒకచోట కొద్దిగా వెనుకకు తగ్గవలసివచ్చినను తుదకు వాటి పోటుల ధాటి నిలువలేక జర్మను సేనలే మహావేగముతో వెనుకకు పారిపోవలసివచ్చినది ఇందువల్ల కొద్దికాలము ఈ బ్రిటిషు సేనలకును జర్మనుసేనలకును సన్నిహితత్వము తగ్గిపోయినది. మాచూర్ బాటవెంట పోవుచుండిన బ్రిటిషుసేన రమహత్సేనలకు శత్రువునుండి ఉపద్రవము కలుగకుండగల అవకాశమును తగ్గించగలుగుటయేగాక మెజెస్ఎల్ బాబ్ ప్రదేశమందు శత్రుపక్షమువారిపై తాను దెబ్బవేయుట గల అవకాశమును చాల హెచ్చించినది. ఈ బ్రిటిషు సేనలెందు ఉన్నత స్థానములను ఆక్రమించినది. సెజ్నానానుండి [illegible] బ్రిటిషు సైనిక దళము బయలుదేరి [illegible] పోవుబాటవెంట యాత్రసాగించుచు పోయి గేప్ సరాట్ ను చేరుకొనినది.

బ్రిటిషువారి విమానములు జర్మనుసేనలకు ముఖ్యమైనస్థలములు, ఆయుధపుస్థావరములు, నౌకలు, విమానాశ్రయములు మున్నగువాటిపై దాడులను యెప్పటివలెనే చేయుచునేయున్నవి.

టూనిషియాలోని జర్మనుసేనలకువారి సామగ్రులను తెచ్చుచుండే నౌకలుకూడ బ్రిటిషువిమానములచేతను, జలాంతర్గాములచేతను దెబ్బలను తినుచునే యున్నవి. ఈ విధముగా బ్రిటిషు జలాంతర్గాములు మరియారు శత్రుసామగ్రినౌకలను ముంచివేసినట్లును, నాల్గింటిని చాలా చెడగొట్టినట్లును లండనునుండి ఏప్రిలు 1వ తేదిన ప్రకటింపబడినది. మరొక బ్రిటిషు జలాంతర్గామి శత్రువుయొక్క చిమురునౌకనొకదానిని ముంచివేసినట్లు ఏప్రిలు 2వ తేదిన లండనునుండి వార్తవెలసినది. ఇంకొక బ్రిటిషు జలాంతర్గామి ఇటలీయొక్క నైరుతి సముద్రతీరమున పెట్రోలుటాంకులపై విపరీతముగ ఫిరంగుల దెబ్బలను వేసినది.

పైగ్రేసు అను బ్రిటిషు జలాంతర్గామి బయలుదేరిన స్థలమునకు చేరుకొనవలసిన గడువుదాటి చాలకాలమైనందువల్ల అదినష్టమైపోయియుండునని బ్రిటిషుప్రభుత్వపు నౌకాశాఖవారు ప్రకటించినారు.

ప్రకటన

యుద్ధరంగములోనున్న భారతసైనికులకును బ్రిటిషు సైనికులకునుకూడ తెలిక వాఙ్మయము ఇంగ్లీషు, ఉర్దూ, ఇతర భారత భాషలలో కావలెను. నవలలు, అపరాధపరిశోధకనవలలు, సచిత్ర పత్రికలు, కథల పత్రికలు యెక్కువగ సైనికులకు కావలసియున్నవి.

పెక్కిండ్లలో ఇట్టి పుస్తకములు యెన్నోబీరువాలలో పెట్టియుంచబడును. పత్రికలు ఒకసారి చదివి తిరిగి వాటిని ఉపయోగించరు. అట్టి పుస్తకములు, పత్రికలు దూరదూరపు క్యాంపులలో నున్న సైనికులకు యెంతయో ఉపయోగించును. చికిత్సాలయములలో గాయపడి ఉన్నవారికి వి కులాసాగా కాలము వెళ్ళబుచ్చుటకు ఉపకరించును.

హైదరాబాదు వినోదపు సార్వజనిక కమిటీ (టౌన్ హాల్, పబ్లిక్ గార్డెన్సు) సైనికుల కొరకు ఈవాఙ్మయమును సోమ, బుధ, శనివారములలో ఉదయం 7 మొదలు మధ్యాహ్నం 1 గం॥ వరకు స్వీకరించును.

ప్రకటన

మహాకమసజామత్ అబ్కారీ సర్కారెఆలీ

రెండవ సెమాషీ సన్ 1352 ఫ బాబతు కల్లు ఆమదని చక్కాలు ఈనుమాసములో క్రింద ఉదహరించిన తారీఖులయందు యివ్వబడును.

మొదటికూర్పు చ 25 ఖుర్దాద్ 1352 ఫ
రెండవకూర్పు చ 2 తీరు సన్ 1352 ఫ
మూడవకూర్పు చ 16 తీరు సన్ 1352 ఫ
నాల్గవకూర్పు చ 25 తీరు సన్ 1352 ఫ
అయిదవకూర్పు చ 2 అమర్దాద్ సన్ 1352 ఫ

అందరు జాగీర్దారుగార్లు మరియు ముస్తైదారుగార్లు పైననిర్ణయించిన తారీఖులలో చక్కాలు తీసుకునే ప్రయత్నం చేయవలసినది:

మదద్గార్ నాజింఆబ్కారీ.

mudrakulu [illegible]

ప్రకటన

హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్

ప్రభుత్వమువారి అవసరముల ననుసరించి చౌక అమ్మకపు దుకాణములకు మరియు కరువుప్రదేశముల కొరకున్న ధాన్యములు మరియు యితర తినుబండారపు దినుసులున్ను తోకుగా ఖరీదుచేయుటయున్ను మాల్గుజారి శాఖవారి పరముచేయుటయున్ను హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషన్ వారి పని అయియున్నది. చౌక అమ్మకపు దుకాణములకు అనుజ్ఞ యిచ్చుటగూడ కార్పొరేషన్ వారి సంబంధముకాదు. దీనిసంబంధము ధరల కంట్రోలు శాఖ (తినుబండారముల ధరల నిర్ణయశాఖ- మాల్గుజారీ) తోకలదు.

చక్కెర సరఫరా, మరియు చక్కెరకొరకు కూపనులు పంచుటగూడ కార్పొరేషన్ వారికి సంబంధించిన పనికాదు. చిల్లరగా చక్కెర అమ్మే దుకాణముల సంబంధము - తినుబండారముల ధరల నిర్ణయశాఖ (మాల్గుజారీ)వారితో యున్నది.

ఇందువల్ల చిల్లర అమ్మకపు దుకాణములకును, చక్కెర కూపనులకును ఈ కార్యాలయమునకును దరఖాస్తులుపంపుట లేక టెలిఫోన్ ద్వారా మాట్లాడుట వృథాయగును. ఈప్రకటన యింతవరకు మావద్దకువచ్చినట్టి దరఖాస్తులకును, యితర విధముల విచారించువారికిని, యికముందు విచారించువారికిని జవాబుగా ప్రచురించబడినది.

ఇట్లు
మేనేజింగ్ డైరెక్టర్

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర చైత్ర శు॥ ౪ గురువారము

సమాలోచక సంఘాలు

౨౦ దినాలక్రిందట హైదరాబాదు ప్రభుత్వమువారు రాజ్యాంగ సంస్కరణములలో ఒకయంశమైనట్టి సమాలోచక సంఘముల అనువాటిని స్థాపించినారు. సమాలోచక సంఘాలంటే యేమిటో గత సంపాదకీయములో తెల్పినాము. ప్రభుత్వమువారు ౮ శాఖలను వీటికొరకుగాను ఏర్పాటుచేసినారు. అవేవనగా ఆర్థికశాఖ, మతవిషయాలు, ఆరోగ్యం, విద్య, పరిశ్రమాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి, మున్సిపాలిటీలు, హిందూ ధర్మాదాయాలు, ఈ ఎనిమిదింటిలో మూడు మతసంబంధమైనవి. అవిముఖ్యములుకావు. ఎట్లైతేనేమి యీఎనిమిదింటికి నుగా ఆలోచనచెప్పుటకు అధికార అనధికార సభ్యులను ప్రభుత్వమువారు ఏర్పాటుచేసినారు. వారిసంఖ్యా సరాసరి సగము సగముండునని రాజ్యాంగ సంస్కరణములలో నున్నదని జ్ఞాపకం ఉంచుకొనవలెను. మరియు అందలి హిందూ ముస్లిముల సంఖ్యయు సరాసరి సమానముగా నుండుననియు వ్రాసించిరి.

ఇక ఇప్పుడు సమాలోచకసంఘములలోనికి ప్రభుత్వమువారు నమోదుచేసి తీసుకొన్న సభ్యుల పట్టీ మేము వివరముగా ప్రకటించినాము. దాన్నిబట్టి మనము ఇప్పుడు లెక్కలువేసి సుదించి చూచినట్లయితే పరిశీలింతము. అధికారులు అనధికారులు, హిందువులు ముస్లిములు, పార్శీలు, సిక్కులు, ఇంగ్లీషువారు అను విభజనప్రకారము పైపట్టికలోని సభ్యులు విభజనగా ఏర్పాటు అగుచున్నారు.

	అధికారులు	అనధికారులు
ముసల్మానులు	౪౪	౩౧
హిందువులు	౧౫	౩౮
పార్శీలు	౯	[illegible]
సిక్కులు	[illegible]	[illegible]
ఇంగ్లీషువారు	[illegible]	[illegible]

మొత్తము ముస్లిములు అధికారులు అనధికారులను కలసి ౭౫. మొత్తము హిందువులు అధికారులును అనధికారులును కలసి ౫౩. ఇతరులు ౧౦. పై అంకెలలో [illegible] రెండు ఇటుఅటు ఎక్కువ తక్కువ పరిమితులలో కాని, పేరులబట్టి మతము ఊహించుటలో గాని పొరపాటు అయియుంటే అయియుండవచ్చును. అంతమాత్రమే భేదముండును గాని ఎక్కువ వాదభంగమును కలిగించు భేదముండదుకదా. పై లెక్కచొప్పున ౭౫ మంది ముసల్మానులకు ౫౩ మంది హిందువులుండుటయనారుగా ఎట్లు ఉండును? ముసల్మాను అధికారులు ౪౪ మంది యుండగా హిందూ అధికారులు కేవలం ౧౫ మంది యేయుండుట కేమి. అనధికారులలోను ముసల్మానులు ౩౧, మంది హిందువులు ౩౮ మంది. రాజ్యాంగ సంస్కరణ సూత్రములను కూడా యీవిధముగ భిన్నించి కొన్నారని.

కొన్ని శాఖలను ప్రత్యేకముగా మతమువారీగా పరిశీలించినచో మరి కొన్ని విశేషాలు తెలియరాగలవు. విద్యాశాఖకు ఏర్పాటైన అధికారసభ్యులలో ౯ మంది ముసల్మానులును ముగ్గురే హిందువులును ఉన్నారు. అందులోను మాకు తెలిసినంతవరకు ముగ్గురుహిందూఅధికారులలో ఒకరు క్రైస్తవ హిందువారు. పరిశ్రమల అభివృద్ధిశాఖలో నలుగురు ముసల్మాను అధికారులున్నారు. ఒక హిందూఅధికారికూడా లేడు! ముస్లిం ధర్మాదాయ సంఘములో ౭ మంది ముసల్మాను అధికారసభ్యులున్నారు హిందువులొక్కరున్నూ లేరు. ముసల్మాను ధర్మాదాయశాఖలో హిందువులు లేరంటే అదొక ఆక్షేపణ అగునంటే అనియందురా? అట్లైతే హిందూ ధర్మాదాయశాఖలో ముసల్మానులెవ్వరున్నూ ఉండకూడదు. కాని అందలి ౫ మంది అధికారులలో ముగ్గురు ముస్లిం అధికారులున్నారు. ముస్లింధర్మాదాయసంఘమందు అనధికారసభ్యులలో అందరున్నూ ముసల్మానులే. హిందూ ధర్మాదాయ అనధికార సభ్యులలో ౬ మంది హిందువులు ఒక సిక్కు. సిక్కు హిందువుకాదే అంటారేమో.

ఏదియేమైనప్పటికి ఈసమాలోచక సంఘాలలోనికి ప్రభుత్వము తీసుకొన్న సభ్యులపట్టీని చూచి ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అంజుమన్ వారు తమ సంతృప్తిని వెల్లడించినారు. ఆ సంఘమునకు అధ్యక్షులైన నవాబు బహద్దరు యారుజంగు బహద్దరుగారు తమ సంతోషమును, తమసమ్మతిని వెల్లడించినారు. అనధికారముస్లిము సభ్యులు ౩౧ మందియున్నారుకదా. అందు ఏముగ్గురో ఇతరముస్లిం సంఘాలవారేమో కాని తక్కినవారంతా మాత్రం ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘము వారే యున్నారని ప్రకటించిరి. ఇత్తెహాదువారు ముస్లిం ప్రభుతను పరిపాలనాధికారాన్ని అనల్ మలిక్ సిద్ధాంతాన్ని రాష్ట్రము నాలుగుమూలల ఢంకాబజాయించి ప్రకటించియుండిరి. గులాములు అయినచో తాము లేము. తలకాయలంతరూడ సహించనసహించము అని వారి అధికారసభ్యులు ముక్తకంఠముతో గర్జించియుండిరి. మరి యిప్పుడు వారు యీసలహాసంఘాలలో నిండుకొనియున్నారు. వారి దృక్పథమునకే ఎక్కువ విలువయుండును. ఎందుకనగా వారిసంఖ్యయే మొత్తము సభ్యులలో ఎక్కువయై యుండును. కావున ఇక యేర్పడనున్న సలహాసంఘాలలో ఇత్తెహాదుల్ ముస్లిమీను దృక్పథానికే ప్రాముఖ్యతయుండిన అది ఆశ్చర్యము కలిగించవలసిన విషయము లేదు.

ఇట్టి సలహాసంఘాలు రాష్ట్రానికి లాభకారులు కావా అని యిదివరకే ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతీయ మహాసభలు ప్రశ్నించియుండెను. వారి అభిప్రాయములో సర్కారీ జిల్లాప్రభలు పనికిరానివి. అందువలననే వాటిని బహిష్కరించవలెనని తమ సభ్యులకు శాసించిరి. మరి యిప్పటి సలహాసంఘాలలో హైదరాబాదు మహాసభలలోని నాయకులు, ముఖ్య వ్యక్తులు లేక వారి యనుయాయులు యెవ్వరున్నూ కానరారు. దీనిని బట్టి వారి సలహాసంఘాలకు సుముఖులుగా నున్నట్లు కానరాదు.

ఈ సలహాసంఘాలలో మతం వారీపద్ధతియే సంపూర్ణముగా ఉన్నది. వర్గంవారీ జాడ కానరాదు. అమలుంవారీలోకూడా ఇత్తెహాదుల్ ముస్లిమీన్ కొమ్మే మిన్నయినది. ఇవిసలహాసంఘ విశేషములు. వీటికి జయీభవ దిగ్విజయీభవ, అని భరతవాక్యం చెప్పుచున్నాము.

సానుభూతి

సహీఫా పత్రికాధిపతులగు మౌల్వీ అక్బరలీగారు చనిపోయినారన్నవార్త చాలా విచారకరము. సహీఫా పత్రిక హైదరాబాదురాష్ట్రములో ముషీరు తర్వాత రెండవదగ్గా పత్రిక. మొదట అది మాసపత్రికగా నుండెను. తర్వాత వారపత్రికయయ్యెను. కొంతకాలము దానికి [illegible] కొన్ని యేండ్ల నుండి తప్పిపోయెను. కాని పత్రిక స్థాపించినకాలము మంచిది. ౧౦ యేండ్ల క్రిందటివరకు పత్రికలకు ప్రభుత్వసహాయం, ప్రత్యేకసర్కారీ చందాలు, దొరలదండాలు లభించుచుండెను. ఆకారణంచేత ఆకాలంలో చాలాపత్రికలు లాభం పొందెను. దానిలో సహీఫా యొకటి. సహీఫా సంపాదకుల దృక్పథానికి మాకును భేదముండెను. బాల్యవివాహాది సమాజ సంస్కరణాలకు వారు విరుద్ధులుగా నుండిరి. రాజకీయ దృక్పథమందును, మతదృక్పథమందును వారు భిన్నించియుండిరి. అయినా భేదాలను లెక్కించుటకిది సమయముకాదు. ఒక సోదర పత్రికా సంపాదకులు మరణించినప్పుడు వారియొక్క యుత్తమత్వమునే స్మరించవలెను. వారి భిన్నదృక్పథాలు ప్రధానములుకావు. మేము వారి నిర్యాణమునకు మావిచారమును తెలుపుచు వారి కుటుంబమునకు మాసానుభూతిని ప్రకటించుచున్నాము. పరమాత్మ కీర్తికాయుల ఆత్మకు శాంతిని ఉత్తమ గతిని ప్రసాదించుగాక.

హైదరాబాదు నగరమునందు [illegible] పత్రికయొక్క సంపాదకుడును, యువకుడును అగు మహమ్మద్ అక్బర్ అహ్మదుగారు మార్చి ౨౮వ తేదిరాత్రి ఆకస్మికముగ మరణించినారని తెలుపవలసివచ్చినందుకు విచారపడుచున్నది.

… …

మార్చి ౨౯వ తేది సోమవారము మధ్యాహ్నము నగరము [illegible] నాయకుడు, రాజాసాహెబ్ పన్నాలాల్ [illegible], డాక్టర్ [illegible], [illegible] నరసింగరావు, అబుల్ హసన్ సయ్యద్ అలి, శ్రీ [illegible], మహ్మద్ [illegible] ఖాన్, రాచర్ల రామస్వామి, జి. రామాచారి, [illegible] మున్నగు నాయకులందరు రాయబారముగ ప్రధానమంత్రిగారినిదర్శించి వారికి హైదరాబాదులో ఆహారపదార్థముల పరిస్థితినిగూర్చియు [illegible] ధరలను గూర్చి ఒక విజ్ఞప్తిని సమర్పించినారని [illegible] మున్నగు [illegible] ఆహారపదార్థములను [illegible] రేషనింగ్ పద్ధతి హైదరాబాదున ప్రవేశపెట్టవలెనని వారు సూచించినట్లు కనిపించుచున్నది.

ప్రధానమంత్రిగారు రాయబారులు చెప్పినదంతయు [illegible] ఇప్పుడు హైదరాబాదు [illegible] ఉండే ఆహారపదార్థములు [illegible] ప్రజాప్రతినిధులను [illegible] ప్రధానమంత్రిగారు [illegible] సూచించిరి.

… …

బెంగాలు ప్రధాన మంత్రి బలవంతపు రాజీనామా

రాష్ట్ర పరిపాలనాధికారము నవరను గవర్నరు వహించుట

బెంగాలు శాసనసభయందు శిలాస్థిరపు కొన్ని బిలులో ప్రభుత్వమువారి ఇటీవలి ఓటింగులలో ముస్లింలీగు ప్రతినిధులు గెలుపొందినందువల్ల, ఫజ్లులుహక్ గారి మంత్రివర్గమువారు నిలిచిన [illegible] మంత్రులలో నాకరికోరూడ [illegible] ఫజ్లులుహక్ గారు మార్చి [illegible] చేసిన సవరణలో [illegible] తమ ప్రధానిత్వమును వదులుకొనినారు. గవర్నరుగారు ఆ రాజీనామాను ఆమోదించినారు, బెంగాలు అసెంబ్లీ సమావేశము ఒకవారమునకు వాయిదా వేయబడినని ప్రకటింపబడినది.

మార్చి ౩౦వ తేదిన బెంగాలుఅసెంబ్లీలో ప్రధానమంత్రి ఏ.కె.ఫజ్లులుహక్ గారు తన ప్రధానిత్వమును వదలుకొనిన విషయమునుగురించి ఒక ప్రకటనచేసిరి. అందులో ఈక్రింది సంగతులు తెలుపబడినవి:—

బెంగాలు గవర్నరుగారు మార్చి ౨౮వ తేదిరాత్రి హక్ గారినిపిలిపించి, ౭గంటలనుండి ౯గంటలవరకు సంభాషించిరట. జాతీయ మంత్రివర్గము నేర్పరచుటను గురించి సంభాషణలు జరిగినవట. అనేకముగ్గైన సూచనలను గవర్నరుగారు చేసిరట. వాటిలో కొన్నిటిని ఒప్పుకొనుట ఆత్మగౌరవభంగమని హక్ గారి కనిపించెనట. అందుపై గవర్నరుగారు హక్ గారిని రాజీనామానియ్యవలసినదనిరట. హక్ గారు తాను తనతోడి మంత్రులతో ఆలోచించినగాని రాజీనామాను పెట్టజాలనిరట. ఇందుకు గవర్నరు ఒప్పుకొనలేదట. అందుచే హక్ గారు రాజీనామానిచ్చినట్లు సూచించు పత్రములపై సంతకమును పెట్టక తప్పినదికాదట. ఈరాజీనామాను గవర్నరుగారు ఆమోదించినట్లు సమాధానము గవర్నరుగారివద్దనుండి హక్ గారికి ఆరాత్రి ౧౧గంటలకు చేరినదట.

ఇంతేనమీంది ఏమిచేయు తానుబయటపెట్టజాలనని హక్ గారనుచు, ఇప్పుడు తాను రాజీనామా నిచ్చుటవల్లతనమంత్రివర్గములోని తక్కినమంత్రులందరును రాజీనామానిచ్చినట్లు, ఇవ్వకున్నను మంత్రివర్గమంతయు అధికారమునుండి తొలగినట్లెంచవలసియుండునని రాజ్యాంగ సంప్రదాయమని హక్ గారు చెప్పిరి.

డాక్టర్ నలినాక్షసన్యాల్ గారను సభ్యుడు (కాంగ్రెసుపక్షము) ఒక ప్రశ్నవేసి తనను దానికి జవాబివ్వవలసినదని బలవంతపెట్టగా హక్ గారు తాను సంతకమును పెట్టవలసివచ్చిన రాజీనామాపత్రము ముందుగానే వ్రాయబడియుండెనని [illegible] మంత్రివర్గపుపక్షమునకు చేరిన సభ్యులును, కాంగ్రెసుపార్టీకి చెందిన సభ్యులును సిగ్గు సిగ్గు అని కేకలువేసిరి. ముస్లింలీగు పార్టీలోని సభ్యుడగు ఖాన్‌బహద్దర్ మహమ్మద్ అలీ గారు "ఓహో మాకు సంతోషము" అనిరి. మంత్రి పక్షపార్టీలోని సభ్యులు "మామధ్యా" [illegible] ఆరచివేసిరి.

తర్వాత నలినాక్షసన్యాల్ గారు ఇట్టిపరిస్థితిలో సభ అనుసరించవలసిన పద్ధతిని గురించి అడుగగా హక్ గారు సర్ జాన్ హెర్బర్టుగారిని అధికారమునుండి తొలగింపవలెనని అసెంబ్లీ సభలోని అన్నిపక్షములును కలిసి ఏకగ్రీవముగా కోరగలవని తమకు తోచుచున్నదని అనుసరించవలసిన పద్ధతి అదేనని సూచించెనని స్పీకరుగారిని కోరిరి. అందుకు స్పీకరుగారు సయ్యద్ నౌషేర్ అలీగారు గవర్నరుగారిని అధికారమునుండి తొలగించు విషయమై మాటవరుసకైనను సభవారు ఆలోచించవచ్చునుగాని, ఇప్పుడు దీనిని గూర్చి ఇప్పుడు ఆలోచించుటకు వీలులేదని చెప్పిరి. హక్ గారు మంత్రివర్గములోని సభ్యులు ఒక్కొక్కరు వేర్వేరుగా రాజీనామాలిచ్చి ఇవ్వవలసియున్న బాధ్యతను చెప్పగా, స్పీకరుగారు హక్ గారి రాజీనామాచే మంత్రివర్గమంతయు అధికారము నుండి తొలగినట్లేయనియు, అందువల్ల అసెంబ్లీవారు పనిని ఇప్పుడు సాగించ వలసినవసరము లేదనియు నిర్ణయించి ౧౫ రోజులకు వాయిదావేసిరి.

తర్వాత జరిగినసంగతు లేమనగా, బెంగాలు అసెంబ్లీలోని ముస్లింలీగుపార్టీ నాయకుడగు ఖ్వాజా సర్ నిజాముద్దీన్ గారును, హక్ గారి మంత్రివర్గములోని మంత్రులగు బి. యన్. బెనర్జీ, సంతోషకుమారబాసుగారలును, ఇంకను ఇతరులు పలువురును బెంగాలు గవర్నరుగారితో సంప్రదింపులు జరిపిరి. తరువాత బెంగాలు ప్రభుత్వ భవనమునుండి మార్చి ౩౧వ తేదిన ఒక ప్రకటన వెలువడెను. అందులో హక్ గారి రాజీనామాచే ఇదివరకున్న మంత్రివర్గము అధికారము తొలగినదనియు, మంత్రివర్గము లేనందువల్ల అసెంబ్లీ పని చేయజాలదని స్పీకరు నిర్ణయించియుండెననియు, అందువల్ల మొదట గవర్నరుగారు నిర్ణయించిన ప్రకారము ఏప్రిలు ౧౪వ తేదిలోగా బెంగాలు ప్రభుత్వపు బడ్జెటును శాసన సభలలో ఇదివరకు శాసనసభవారు ఆమోదించినవిగాను మిగిలినవాటికి శాసనసభనుండి మంజూరుపొందుటకు ఉపాయము లేకపోయినదనియు, కనుక ౧౯౩౫ సం॥రపు ఇండియా రాజ్యాంగ శాసనములోని ౯౩వ సెక్షను ననుసరించి బెంగాలు రాష్ట్ర పరిపాలనాధికారము సర్వమును గవర్నరుగారే వహించుకొనినారనియు తెలుపబడినది. తిరిగి స్థిరమైనట్టియు శాసనసభలోని వారలందరి ప్రతినిధులును కలిగి, శాసనసభవారి విశ్వాసమును పొందగలిగిన క్రొత్త మంత్రివర్గము ఏర్పడినవెంటనే, గవర్నరుగారు మొదటచెప్పిన ౯౩వ సెక్షను ఆధికారమును వదలివేయుదురనియు ఆతేది సూచనగా నివ్వబడినది.

ఆంధ్రమహాసభ
స్థాయిసంఘ ప్రకటన

అధ్యక్షుల ఎన్నికకు తేదీల మార్పు

౧౯౪౩ మార్చి ౩౦నాటి వర్కింగు కమిటీ తీర్మానము ప్రకారము (ఎ) బ్రిటిష్ హెడ్క్వార్టర్సు తుదితేది ప్రతినిధుల యెన్నికకును (బి) ఖుర్దాము అధ్యక్షుల యెన్నికకు నిర్ణయింపబడియుండెను. ప్రతినిధుల యెన్నికలు జరిగినపిదప వివిధ అభ్యర్థుల పేర్లు అధ్యక్షపదవికై స్థాయిసంఘసభ్యులు ప్రతిపాదించవచ్చును. (నియమము (౧౨) "అ") తరువాత ఉపసంహరించుకొనుటకు ఉద్దేశించిన అభ్యర్థులకు (౧౦) దినముల వ్యవధి ఇవ్వవలసియుండును. (౧౨౩) అధ్యక్షపదవికై చేసిన నిర్ణయము సంవత్సరమున (౧౦) రోజుల వ్యవధి ఇవ్వవలయునన్న నియమమును దృష్టియుంచుకొనబడలేదు. స్థాయిసంఘసభ్యులు అధ్యక్షపదవికై ప్రతిపాదించుటకై వ్యవధి కావలసియుండును. ఈకారణములవల్ల (బి) ఖుర్దాము తేదీన అధ్యక్షుల యెన్నిక జరుగుటకు వీలులేదు. సంఘము నిబంధనలు నియమము ప్రకారము ఈ క్రింది విధముగా మార్పు చేయవలసివచ్చినది.

౧. (బి) ఖుర్దాను ౧౩౫౨ ఫస్లీ స్థాయిసంఘ కార్యాలయమునకు స్థాయిసంఘ సభ్యులు (౫) గురువులనిపదవిహాంగ్రేసునకుండా అధ్యక్షపదవికై ప్రతిపాదనలు పంపుటకు తుదితేది ఏర్పాటుచేసినది.

౨. పైనతెలిపిన క్రమముగా కార్యాలయమునకు అధ్యక్షపదవికై చేరిపేర్లన్నియును (౧౦) ఖుర్దాదు ౧౩ ఫస్లీనాటి గోలకొండ పత్రికయందు ప్రకటించబడును. [illegible]

(౫) ఖుర్దాదు ౧౩ ఫ [illegible] ఉపసంహరించుకొనుటకు (౫) ఖుర్దాదు [illegible] కొండ పత్రికయందు [illegible]

౩. (౫౨) ఖుర్దాదు ౧౩ ఫసలీ అధ్యక్షుల యెన్నికకై తుదితేదీ నిర్ణయించబడినది.

అధ్యక్షపదవికై లేఖవిషయమును చేసిన ఈమార్పు వర్కింగు కమిటీ అంగీకారమును నిరీక్షించుచు కార్యకర్తలకును, జిల్లా కమిటీలకును తెలియుటకై ప్రకటించుచున్నాను.

పంపుకొనబడిన ప్రతినిధుల పట్టికలు జిల్లావారి స్థాయిసంఘ కార్యాలయమున వున్నవి. స్థాయిసంఘ సభ్యులు అధ్యక్షపదవికై ప్రతిపాదించుటకు ప్రతినిధుల పట్టికలు చూడవలయుకొనినచో స్థాయిసంఘకార్యాలయమున మధ్యాహ్నము ౧ గంటనుండి సాయంత్రము ౬ గంటలవరకు వచ్చి చూడుకొనవచ్చును.

౪. స్థాయిసంఘసభ్యుల యెన్నికలు కలుగజేయ[illegible] యెన్నికతోపాటు అదే సమావేశములో జరుగవలసి యుండును (నియమము ౨౦ 'ఇ') పైతేదీలను గురించి జిల్లా కమిటీలు ముందుముందే తమ యెన్నికల ఏర్పాటులను ప్రాముఖ్యములు చూడవలసినదిగా చేయుదురని విశ్వసించుచున్నాను.

స్థాయిసంఘకార్యాలయము చాదరుఘాట్ రోడ్, హైదరాబాదు. } మాడపాటి రామకోటేశ్వర రావు, అధ్యక్షుడు.

—

అమీనుద్దీన్ హసన్ ఫారూఖ్ సాహెబుగారు [illegible] కొన్నికారణాలుబట్టి విచారణాప్తో మోతల్ చేసినారు

* *

మహీషాపత్రికాధిపతిగారు గత బుధవారము [illegible] కాలధర్మము నొందినారు.

* *

[illegible] ఈ సంవత్సరము క్రొత్తగా [illegible] అభిప్రాయ మిచ్చినారట.

[illegible] సంఘమువారి [illegible] సభ [illegible] బహద్దరు యార్జంగు [illegible] మొదలగువారు ముఖ్యముగ [illegible] అనుచుండా ముఖ్య తీర్మానాలు నిర్ణయాలు చేయుటకునియు అనుచున్నారు.

ఖమ్మం నుండి వరంగల్లువెళ్లే మోటరు కండక్టరు దర్పం

[illegible]

కే. నారాయణశెట్టి, నాగారం.

ఆంధ్రభాషా నిలయము, సుల్తానాబాదు

[illegible]

కరీమునగరు జిల్లాలో తాలూకాలలో ఆంధ్రమహా సభ సంఘములు లేనేలేవు

[illegible]

వనం వెంకటయ్య
వరంగల్ జిల్లా ఆంధ్రమహాసభ
వర్కింగ్ కమిటీ మెంబరు.

విజ్ఞాననికేతనము-ఖమ్మం షష్ఠ వార్షికోత్సవము

(స్వంత)

[illegible]

ప్రభుత్వవిధానము మారుటకు షరతులు

భొంబాయి నాయకులకు వైస్రాయిగారి సమాధానము.

ఇటీవల బొంబాయిలో కాంగ్రెసు నేతలగు సర్ తేజబహద్దూర్ సప్రూ, యం. ఆర్. జయకర్ మున్నగు నాయకులు భారతదేశములో నెలకొనియున్న రాజకీయ ప్రతిష్టంభనమును తొలగించుటకు నాయకులతో ఆలోచనలు జరిపి ఒక తీర్మానమును ప్యాసుచేసిరి. ఆ తీర్మానమును అనుసరించి శ్రీ రాజాజీ గారు వైస్రాయిగారికి ఒక విజ్ఞప్తిని సమర్పించుకొనిరి దానికి వైస్రాయి గారు సమాధానమిచ్చినారు. ఆసమాధానములో వారు బొంబాయి సభలో మున్నగు ప్రముఖులు తీసికొనినయు, ... [illegible]

[illegible]

ఆంధ్ర ప్రాంతీయ హిందూ మహాసభ

ఆంధ్రభాష - ఆంధ్రసంస్కృతి - ఆంధ్రత్వ సంరక్షణకై నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ సంస్థాపన ధ్యేయమై యుండెను. ... [illegible] ... ఆంధ్రసంస్కృతి యిమిడియున్నది. ... [illegible]

మేము జరుపనున్న ప్రథమ ఆంధ్రప్రాంతీయ హిందూమహాసభ జరుగును. దీని అధ్యక్షత శ్రీ ... రామచంద్రరావుగారు. ... [illegible] ... ఆంధ్రభాషాభిమానమును వ్యక్తపరచెదరు గాక!

... సభ విజయవంతముగ జరుగునని ...

వి. వీరభద్రరావు,
హిందూ ప్రజాపాలసంఘ కార్యాలయము, సుందరభవనము, గౌలిగూడ, హైదరాబాదు.

సిరియా, లెబనానుల స్వాతంత్ర్యము బలపడుట

సిరియా, లెబనాను దేశములు ఫ్రెంచివారి సామ్రాజ్యములో చేరిన దేశములు. ... [illegible]

[illegible]

బ్రిటిషు సైనికులకు ప్రజలతో ఘర్షణ

[illegible]

క్రొత్తరకపు లాంతరులు

మదరాసు ప్రభుత్వము వారు కిరసనాయిలు ... లాంతరులను క్రొత్తరకపు వాటిని గురించి పరిశోధనలు జరిపినారు. ఇందు వల్ల 'రాయకీపురు', 'బి. యస్. టి. బట్లర్', 'గవర్నమెంట్ టబ్యులర్ ల్యాంప్స్' అనునవి ... [illegible] ... 'రాయకీపురు'లు గురించిన విశేషములు ... తెలియగలవు.

ఇండియానుగూర్చి అమెరికనుల శ్రద్ధ

జపానీయుల దండయాత్రాభయముతో పాటు సన్నగిల్లుట


... [illegible] ... అని అనినారు.


భారతదేశమును గురించి అమెరికనులశ్రద్ధ

భారతదేశమునకు రూజ్వెల్టుగారి సొంతప్రతినిధి ... [illegible] ... అమెరికా ప్రజలకు ... భారతదేశమును గురించి ... [illegible]

అఖండ హిందూస్థాన మహాసభపై నిషేధము

[illegible]





అప్పుతం తీస్నవారికే రుచి తెలుస్తుంది

రెండుకాలం నిమిత్యం హవహిజాబు చీరెలు నవనాగరిత తెప్పించి యున్నాము. పేరు చదువడముతోనే శీఘ్రముగా బయలుదేరి క్రింది అడ్రసులో కొని ఆనందించండి — ఆలస్యముచేసినచో దొరకవు.

కె. బాలరాజయ్య

నెం. 1569 జెమిసురోడ్డు సికింద్రాబాదు

Knan and Sous

నోటీసు

దఫ్తర్ వికాలత్ సయ్యద్ సజత్ హుసేన్ అడ్వొకేటు వరంగల్ యిందుమూలముగా తెలియపర చడమేమనగా ... కయాలాసం వా॥ పుల్లయ్య సా॥ వరంగల్ యింటిపేరు గంజి వారు తన స్వంతయిల్లు నెం. ( ) కొలుగడ్డల వా॥ మహమ్మదు అలిఖాన్ సా॥ యింటిపేరు గంజివారికి విక్రయము చేయుటకు నిశ్చయించినాడు రెండునాళ్ళముల లోపల జాస్తి ప్రకారం ... రిజిస్టరు చ యించ తలచినాడు. అట్టిమాలకు ... రాజవాలి వా॥ మల్లయ్య సా॥ యింటిపేరు గంజి వరంగల్‌వారివద్ద తాకట్టు పెట్టబడిఉన్నది. అట్టితాకట్టులేని వేయుటకొరకు ఈయిల్లును అమ్ముచున్నాడు. యింకెక్కడ కూడా యిట్టియిల్లు తాకట్టులేదు. యింకెవ్వరికికూడా యిట్టియిల్లు యందు అధికారములేదు. ... రికేకాని యిట్టి విక్రయము గురించి వుజరువుంటే నావద్దకు ... రము వకాలతుల ... దినముల లోపలవచ్చి చెప్పవలసినది. తరువాత ఏ వొజరు అయిన చెల్లనేరదు.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు

శాస్త్రీయమైన 23-శతరకముల ఆయుర్వేద ఔషధములు లభించును

బ్రాంచిలు: సికింద్రాబాద్ 2726 ... ; వరంగల్ కొత్తబజారు

సంగీతము

జనరల్ మ్యూజికల్ మార్టు

دی جنرل میوزیکل مارٹ
فروخت و درستی جملہ آلات موسیقی
روبرو معظم جاہی مارکٹ حیدر آباد دکن

యమూనాని ధాతుపుష్టి హల్వా



గనోక్సెల్ అన్నిచోట్ల దొరకును

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

అన్ని మందుల షాపులలో దొరకును.

వీర్యస్తంభనరసాయనము

... 20 సంవత్సరముల నుంచి ... 3 ... 10 ... రు 5 ... 0-12-

మూగనత్రికెమందు

... రు 1 ... 3 ... రు 30

పుత్రసంజీవి

... రు 10-0-0 ... 0-12-0

నపుంసకతైలం

1 సీసా రు 10. ... 0-12-0

బంగారు నపుంసక తైలం

... 1 సీసా రు 25 ... 0-12-0 ... 10 ...

గర్భనిరోధిని

... 1,2 ... 3 ... రు 10 ... రు 25 ... 0-3-0

తెల్లవెంట్రుకలు

... 1 సీసా రు 5

సిద్ధికల్పం

... రు 40 ... 0-12-0 ... రు 50 ...

క్షయ-ఉబ్బసం

... 3 ... 1 ... రు 30 ... 0-12-0

డాక్టరు ... 252 ...

చందా వివరాలు

గోలకొండపత్రిక

Golkonda Patrika

6

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 17 — No 91 | *Published on every Monday and Thursday Hyderabad Dn* | 8-4-1943

ధాన్యం ఎవరివద్ద ఎంతఉన్నది తెలుపకుంటే జెయిలుశిక్ష

హైద్రాబాదురాష్ట్రంలో జొన్నలు, బియ్యం గోధుమ, సజ్జ, మొక్క, సెనగ, కందిధాన్యాలు ఎన్నికలలో ఉన్నవారు విచారించవలసినారు ఏవ్వరెవ్వరివద్ద పైధాన్యాలు [illegible] కంటె యెక్కువఉండునో ఒక వారంలోపల వ్రాతమూలముగా తెలుపుకోవలెను. (ఈఆజ్ఞ ఆర్డినెన్సు [illegible]) పట్టెలలో పటేలుపట్వారీలకు రైతులు తెమవద్ద ఉండే ధాన్యం [illegible] తెలుపవలెను. మార్కెటు నుంచి దుకాణాలలో [illegible] తెలుపవలెను.

పట్టంలో [illegible] తెలుపవలెను. మొకరి కెన్నికోటి యెంత యెప్పుడు యెవ్వరికమ్మినది ప్రతి నెల తెలుపవలెను వ్యాపారులు తహసీల్కు తెలుపుకోవలెను, వ్యాపారులు [illegible] ధాన్యం [illegible] [illegible] గుడివరాలు తెలుపవలెను. [illegible] చేయుటకు ఏర్పాటైన అధికారులు [illegible], దుకాణాలు, కోఠాలమారి పరిశోధన చేయగలరు. యెవ్వరైనా అబద్ధంగా [illegible] ధాన్యాలపట్టీలు వ్రాసిపంపితే నేరముచేసిన వారగుదురు. అట్టివారికి మూడేండ్లవరకు జెయిలుశిక్ష జుర్మానా విధింపవచ్చును.

* *

హైదరాబాదు [illegible] ఒక అరబ్బు ఎంగ్లియాలాప్టన్ [illegible] యుండెను. వానిని విచారించికోర్టువారు 3 ఏండ్ల జెయిలుశిక్ష విధించినారు.

* *

కొన్నిదినాలక్రిందట యెవ్వరో పరదేశీయులకు హైద్రాబాదురాష్ట్రంలో భూములిచ్చి వసతులిచ్చి పిలిపించి స్థానమిచ్చినారని దుష్ప్రచారపత్రికలలో వ్రాసిరి. ఇప్పుడు తెలియవచ్చిన దేమనగా వారు "క్రోజక్"లను జాతివారట. [illegible] మందికొన్ని ఇక్కడ నిజాంరాష్ట్రములోనుండుటకై వసతులిచ్చినారట. వారు[illegible] ఔరంగాబాదు స్థలములలోనుండురట.

తిలకుస్మారకనిధి

వామన్ నాయకు కుమారునిపై దావా

(స్వ-వి)

తిలకుగారు చనిపోయినరోజు [illegible] ఏండ్ల నాడు హైదరాబాదు రాష్ట్రములో పలువురు దాతలు ఆకనిస్మారకంగా [illegible] పైగా [illegible] చేసి [illegible] ఘన్మకీరిఅను మందిదిరుగులు [illegible] వామననాయకుగారి [illegible] ఉంచవలెనని [illegible] కార్యాలయ [illegible] నిర్ణయించిరి. [illegible] చనిపోయిరి. వారికి శ్రీశ్రీధరనాయకు బారిస్టరు [illegible] కుమారులున్నారు. [illegible] ప్రజానాయకులు [illegible] శ్రీశ్రీధరనాయకుగారికాక్షేపం [illegible] [illegible] వారిపైనా దావా చేసినారని తెలియవచ్చినది. పైతిలకనిధికి [illegible] వారేమి చేయుచున్నట్లు? వారు ఈవార్తను చూచినట్లయినా [illegible] ప్రజలకు తెలుపవలసినవారై యున్నారు. దానికి సంబంధించిన [illegible] పూర్తిగా తెలిసినవారు పత్రికద్వారా ప్రజలకు తెలుపవలెనని కోరుచున్నాము.

హైద్రాబాదు [illegible] లోని శ్రీసావిత్రి కన్యాపాఠశాలలో [illegible]. పాఠశాలా[illegible] [illegible] ఆంధ్ర స్త్రీలు [illegible] [illegible]. శ్రీయుత [illegible] గారి [illegible] హరిబాయిగారు అధ్యక్షతవహించిరి.

బాలికలు ప్రార్థనగీతముపాడిరి. ప్రధానోపాధ్యాయినియగు మనోహరమ్మగారు దానకర్మముల గురించి ప్రసంగించిరి. సహాయోపాధ్యాయినియగు శేషమ్మగారు పంచాంగ శ్రవణము [illegible]. తరువాత బాలికలు సావిత్రీనాటక ప్రదర్శనము గావించిరి. సభ [illegible] ముత్తయిదువలకు పూలు [illegible]. ఈఉత్సవపు ఏర్పాట్లయందు శ్రీ[illegible]గారును, [illegible]గారును ప్రశంసనీయముగా కృషిచేసియున్నారు.

పతేరియాకు మంచిమందు

మూడుపిడికిళ్ళ కచ్చకాయలను పచ్చివిగాను కాడలు తొడిమలు లేకుండ అనమాత్రమే తీసుకొనుము.

మూడు సాధారణమైన ఎల్లిగడ్డలు తీసుకొనుము వాటిని పాయలుగాతీసి పొట్టుతీసి ప్రతిపాయలోని గర్భమును తీసివేయుము. ౧ తులము మిరియాలు తీసికొనుము. ఈ మూడింటిని బాగా మెత్తగా [illegible] సూరుము సెనగగింజంత గోలీ కట్టుము [illegible] వచ్చినవారికి [illegible] గోలీవంతున దినం మూడు గోలీలు తినిపించుము [illegible]. బల్లలు పెరిగినవారున్నూ పాతజ్వరం కలవారుకూడా [illegible] బాగుగా పని చేయును.

హైద్రాబాదులో తిండి ధాన్యాలు

ప్రభుత్వ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

ముఖ్యంగా [illegible] పరిస్థితిని గురించి ప్రజలు తెలుసుకోవలెను. [illegible] గోధుమలపంట [illegible] [illegible] కంట్రోలు [illegible] హైద్రాబాదులోని [illegible] లాభంలేకపోయెను. హైదరాబాదులోను బ్రిటిషుఇండియాలోను గోధుమల కంట్రోలు యెత్తివేయబడెను. [illegible] సజ్జలు [illegible] హైదరాబాదు రాష్ట్రములోనే జొన్నలు కంట్రోలుకలదు. అందు [illegible]. సజ్జలు [illegible] జొన్నలపై [illegible] లాభమున్నపోయిరి. అందుచేత నగరములోను [illegible] జొన్నల కరవు ఏర్పడెను. రైతులు [illegible] నష్టపడుతారు. [illegible] రైతులు తక్కువ ధరలతో కష్టపడినారు. కావున [illegible] ప్రభుత్వంవారు జొన్నలకు నికరంగా ఇంతధర ఉండవలెనని నిర్ణయించుటకు ఇష్టపడలేదు. కావున జొన్నల కంట్రోలు [illegible] జొన్నలు [illegible] అవసరముండు [illegible] కంట్రోలు [illegible] కొంచెయెక్కువగా [illegible]. [illegible] నగరంలోనికి జొన్నలు రాకుండా పోయినందున కొంత భయోత్పాదం [illegible]. [illegible] జిల్లాలనుండి తెప్పించవలసి వచ్చెను. ఇకముందిట్టి యిబ్బంది కలుగనేరదు. కొన్నాళ్ళనుండి చాలా ధాన్యం నగరంలోనికి వచ్చుచున్నది జొన్నలధర అగ్గువ అవుచున్నది. బీదలకుగాను సర్కారు [illegible] కొంత చౌకగా అమ్మించుచున్నది.

హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషన్ ఏర్పాటైనందున [illegible] చాలా వదంతులు పుట్టించినారు. అసలు సంగతేమంటే హైదరాబాదులో [illegible] జొన్నలు, సజ్జలు, పప్పుధాన్యం యెక్కువగా పండును. బియ్యం, గోధుమలు తక్కువగా పండును. [illegible] గోధుమలు, బియ్యం [illegible]. [illegible] గుల్బర్గా [illegible] తక్కువ [illegible] ధాన్యం పండుచున్నది. [illegible] యెక్కువగా పండేధాన్యం [illegible] వచ్చినది. హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషన్ వారు [illegible] ధాన్యాలను ఖరీదుచేయుదురు. [illegible] ధాన్యాలను [illegible] ధాన్యం [illegible]. [illegible] గోధుమల [illegible] ఏర్పాటుచేసినారు. [illegible] జొన్నలకు బదులుగా [illegible] బియ్యం వచ్చుచున్నది. కావున మనరాష్ట్రంలో [illegible] ఏమి భయమున్ను [illegible] ప్రజలకు [illegible] [illegible].

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B. L.,